
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 01, జనవరి 2024 8 పేజీలు





8 లో..

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు






# సరికొత్త.. ఆశలతో..

## నూతన సంవత్సరంలోకి అడుగు

- వెల్ కం టూ 2024..
- గుడ్ బై 2023
- స్వీట్లు, కేక్‌లకు భారీ గిరాకీ
- రాత్రంతా సందడి చేసిన యువత
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

**నల్లగొండ, ప్రభాతవార్త :** కొత్త సంవత్సరం వేళ యువత కొత్త లక్ష్యాల వైపు అడుగులు ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2023కి వీడ్కోలు పలుకుతూ 2024కి ప్రజలు సరికొత్త ఆశలతో ఘన స్వాగతం పలికారు. ఆదివారం అర్ధరాత్రి వరకు యువత ఆడిపాడుతూ సరిగ్గా 12గంటలు దాటగానే ఒకరికి ఒకరు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు తమ ఇళ్ల ముందు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. పట్టణ ప్రాంతాల్లో వైన్ షాపులు, బార్‌లు, రెస్టారెంట్‌లు కిక్కిరిసిపోయాయి. పలు చోట్ల డీజేలు సైతం ఏర్పాటు చేసి చిన్నా పెద్ద తేడా లేకుండా చిందేశారు.



8లో...

## అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి




2లో...

## విద్యారంగ సమస్యలపై ఫోకస్

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఏళ్ల తరబడి విద్యారంగంలో సమస్యలు పేరుకుపోయాయి. ఉపాధ్యాయుల నియామకం, బదిలీలు, పదోన్నతులు, పాఠశాలలకు పూర్తి స్థాయిలో పక్కా భవనాలు లేకపోవడం విద్యార్థుల సంఖ్య తగ్గడంతో పాఠశాలలను మూసివేయడం తదితర సమస్యలు కొంత కాలంగా విద్యారంగాన్ని వెంటాడుతున్నాయి. ఒకవైపు విద్యార్థి సంఘాల నాయకులు మరో వైపు సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు గత ప్రభుత్వంపై పోరు సాగించిన సంగతి తెలిసిందే. పరిష్కారానికి నోచుకోక పోవడంతో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, రాజకీయ పక్షాల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విన్నవించారు.

- మూతపడ్డ పాఠశాలలు తెరిపించేందుకు కసరత్తు
- అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు ఉండాలి
- ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చర్యలు
- మార్చి 18 నుండి పదవ తరగతి పరీక్షలు




8లో...

## అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

ప్రభాతవార్త, సూర్యాపేట : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి స్థానానికి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచించినందున ఉప ఎన్నిక నిర్వహణ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

# విద్యారంగ సమస్యలపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నేపధ్యంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులు దృష్టిసారించాలని ఆదేశించారు. ఇక నుండి నెలవారీ వేతనాలు కూడా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మొదటి వారంలోపే ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో వారు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ప్రతి నెలా 10-15వ తేదీ మధ్యలో వేతనాలు ఖాతాల్లో జమ చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయమై కూడా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించడంతో సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. ఇదిలా ఉండగా త్వరలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులనీ భర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశం మేరకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. 2023, అక్టోబర్ మొదటి వారంలో గత ప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. కేవలం 5089 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 13 వేల పైచిలుకు పోస్టులు ఖాళీగా ఉండగా కేవలం 5089 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ జారీ చేయడం పట్ల నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు కూడా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఈలోపు ఎన్నికల నగారా మోగడంతో నవంబర్‌లో రాత పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా వాయిదా వేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేస్తామని ప్రకటించడంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా గత నాలుగైదు సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుంది. ఎక్కువ శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చేరడంతో పాటు ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో చేరడంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది. విద్యార్థుల సంఖ్య జీరోకు చేరడంతో గత ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలను మూసివేసి సదరు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు చేశారు. పక్కా భవనాలు ఉన్న పాఠశాలలు సైతం మూతపడ్డాయి. తిరిగి వాటన్నింటిని తెరిపించి విద్యార్థులను చేర్పించి ఉపయోగంలోకి తీసుకువచ్చేలా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించడంతో కసరత్తు చేస్తున్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో మూతపడిన పాఠశాలలు తెరిపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటి నుండే ప్రణాళికను రూపొందించి సదరు పాఠశాలల అభివృద్ధికి కృషి చేసే విధంగా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్ఎంసి సభ్యులు చర్యలు తీసుకోనున్నారు. గత ప్రభుత్వం మన ఊరు - మన బడి పథకాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. పాఠశాలల్లో మౌళిక వసతులను కల్పించి, పక్కా భవనాలను నిర్మించి కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలని మన ఊరు - మన బడి పథకం కింద నిధులు మంజూరు చేసింది. కొన్ని చోట్ల పనులు పూర్తి అయ్యాయి. మరికొన్ని గ్రామాల్లో పనులు ప్రగతిలో ఉన్నాయి. మన ఊరు - మన బడి నిధుల వినియోగంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక అందజేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం నిధుల ఖర్చు, ఎన్ని నిధులు మంజూరయ్యాయి తదితర అంశాల సేకరణలో అధికారులు నిమగ్నమయ్యారు. పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తే విద్యార్థులు లేరనే సాకుతో మూసివేసిన పాఠశాలల వివరాలను కూడా సేకరిస్తున్నారు. మధ్యలో మన ఊరు - మన బడి పనులు నిలిచిపోతే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి ఉత్తమ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఈ నేపధ్యంలోనే అన్ని గ్రామాల్లో పాఠశాలలను ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తుంది. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు కూడా నిలిచిపోవడంతో ఎంతో మంది ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకుల విజ్ఞప్తి మేరకు టీచర్ల బదిలీలు, పదోన్నతులు కూడా నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశం మేరకు అధికారులు సమాయాత్తం అవుతున్నారు. ప్రైవేట్ యూనివర్సిటీల్లో రిజర్వేషన్ల అమలును కూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది. కెజి టు పిజి వరకు విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. ఇదిలా ఉండగా మార్చి 18 నుండి 10వ తరగతి పరీక్షలను నిర్వహించేందుకు ప్రభుత్వం షెడ్యూల్‌ను ప్రకటించింది. మార్చి 18 నుండి 30 వరకు పరీక్షలు జరగనున్నాయి. సామాన్యశాస్త్రానికి సంబంధించి భౌతిక, బయాలజికల్ సైన్స్ పరీక్షలను వేర్వేరుగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించి టైం టేబుల్‌ను విడుదల చేసింది. ఉదయం 9:30 గంటల నుండి మద్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. సైన్స్ పరీక్షలు మాత్రం ఉదయం 9:30 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎస్‌సి బోర్డు అధికారులు జారీ చేసిన టైం టేబుల్‌లో పేర్కొన్నారు. సిలబస్ పూర్తికావడంతో విద్యార్థులు పరీక్షలపై దృష్టిసారించారు. గత సంవత్సరం ప్రశ్నాపత్రాల లీకేజితో గందరగోళ వాతావరణం నెలకొనగా ఈసారి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## రామాపురం చెరువుకు కృష్ణానదినీరు
### -జిల్లా ఇరిగేషన్ ఛీఫ్ ఇంజనీర్ రమేష్‌బాబు

*మేళ్లచెరువు డిసెంబర్ 31 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురంలోగల గోపాలరావు చెరువును, సమీప ఎన్ఎస్‌పి కాలువలను ఆదివారం జిల్లా ఇరిగేషన్ ఛీఫ్ ఇంజనీర్ రమేష్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఇరిగేషన్ ద్వారా కృష్ణానది నుంచి గోపాలరావు చెరువుకు, సమీప ఎన్ఎస్‌పి కాలువకు నీటిని వచ్చే ఏరా ్పటుచేయడం కోసం ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరపరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రామాపురం చెరువుపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార ్యక్రమంలో రంగిశెట్టి సైదయ్య, నరాల కొండారెడ్డి, రామయ్య, గోపిరెడ్డి పుల్లారెడ్డి, కొట్టె మాధ వరావు, రామనర స్య య్య, ఇరిగేషన్ అధికారులబృందం, స్థానికరైతులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని బాలిక మృతి

*మఠంపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త*




లారీ ఢీకొని బాలిక మృతిచెందిన సంఘటన మండలంలోని చౌటపల్లి వద్ద చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించి పోలీస్‌లు, స్థానికులు తెలిపిన వివరాలప్రకారం గ్రామానికి చెందిన గాయం గీత(13) స్థానిక మఠంపల్లి వివి హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతుంది. సాయంత్రం 8గంటల సమయంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కోస ం ప్రధానరహదారి వద్దఉన్న షాపుకు వెళ్లేందుకు తాతతో కలిసి బైక్‌పై వెళుతుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో బాలిక మీదుగా లారీవెళ్లడంతో బాలిక అక్కడికక్కడే మృతి చెందిం ది .తాతకు గాయాలు కావడంతో ఆయనను ఆస్పత్రికి తరలిం చారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామినిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ఆది వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు



రామాచార్యులు, పద్మనయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువులు, బియ్యం పంపిణీ

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఒక నిరుపేద కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ ఆదివారం చేశారు. వ ున్సిపాల్టీపరిధిలోని రామాపురం శివారులో పూరిగుడిసెలో జీవనం సాగిస్తున్న నిరుపేదలైన ఆవుల కృష్ణయ్య తిరుపతమ్మ వృద్ధ దంపతులకు కుటుంబం గడవనిస్థితిని గమనించిన లయన్ స్క్లబ్ సభ్యు లు వారికి నెలకు సరిపడే నిత్యావసర వస్తువులు, బియ్యం పంపిణీ




చేశారు. ఈ కార్యక్రమంలో జోన్‌చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు లు మాట్లాడుతూ పూటగడవని దయనీయస్థితిలో ఉన్న పేద కుటుంబాలకు లయన్స్‌క్లబ్ ఎల్లవేళలా అండగాఉండి ఆదుకుంటుందన్నారు. ప్రభుత్వం పేదవర్గాలకు సంక్షేమ పథకాలు అందించేందుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రవ ంలోక్లబ్‌కార్యదర్శి జీలకరరామస్వామి, సభ్యులు లక్ష్మారెడ్డి, చిత్రం విశ్వనాథం, పాశం లుకాస్, రాపోలు నవీన్, వేముల క్రాంతిసిద్ధార్ధలు పాల్గొన్నాంతు.

## రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి

**నడిగూడెం, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నారాయణపురం క్రాస్‌రోడ్డు నుండి గ్రామ వెలుపలి వరకు కిలోమీటర్ దూరం బిటి రోడ్డు నిర్మించాలని మండల సీపీఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. గత ఐదు, ఆరు సంవత్సరాలుగా రోడ్డు నిర్మాణం నిలిపివేయడంతో కంకర తేలి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ఆయన అన్నారు. ఈ మేరకు ప్రజాపాలనలో అధికారులకు విన్నవించినట్లు తెలిపారు. గుంతలు పడి కంకర తేలడంతో పాదచారులు సైతం నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. ద్విచక్రవాహన చోదకులు కిందపడిన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. రద్దీగా ఉండే రహదారి అధ్వాన్నంగా ఉండడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నందున వెంటనే బిటి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని సత్యనారాయణ కోరారు.

## శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధాన షెడ్డు నిర్మాణ దాతలకు సన్మానం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప కొండపైన శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధాన షెడ్డు నిర్మాణానికి సహకరించిన దాతలకు ఆదివారం అయ్యప్ప స్వామి సన్నిధాన సభ్యులు ఘనంగా సన్మానించారు. షెడ్డు నిర్మాణానికి సహకరించిన దాతలు డొంకెన రాజు గౌడ్, సురేష్ రెడ్డి, బోయిన్ కుమార్, శివం బుక్ స్టోర్స్ బ్రదర్స్, కూరెళ్ళ గురువయ్య, పెండెం శ్రీనివాస్, తిప్పారం నాగేష్, తిప్పారం బ్రహ్మం, మడిగే వెంకటస్వామి, పాముల జహంగీర్, బోరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి, రాచకొండ ధర్మేందర్, కూరెల్ల నారాయణ, అన్నోజు భీష్మాచారి, కళాసికం అమరేందర్, వంగాల ఉదయ్ కిరణ్, తిప్పారం శ్రీకాంత్ చారి, జూపల్లి గణేష్, కట్కూరి రాజు గౌడ్, గని ముక్కుల వెంకటాచారి, కూరెళ్ల శ్రీనివాస్‌ను అయ్యప్ప సన్నిధాన సభ్యులు ఘనంగా సన్మానించారు



# ఉచిత రక్తదాన శిభిరం

...టిపిసిసి మెంబర్ జాలె నరసింహారెడ్డి

చందంపేట,31డిసెంబర్,(ప్రభాతవార్త):

మండలంలోని పోలేపల్లి ఎక్స్ రోడ్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి మెంబర్ , పిసిసిఎస్ జాలె నరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం హైద్రాబాద్కు సంబందించిన నవీన్ హాస్పిటల్ సిబ్బంది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేయగా, ఈ శిభిరంలో దాదాపు 80మంది పార్టీ కార్యకర్తలు రక్తదానం చేశారు.అనంతరం జాలె నరసింహారెడ్డి మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా రక్తం అవసరమయ్యే నిరుపేదలకు, ప్రజలకు రక్తం అందించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయన తనయుడు జాలె తిలక్రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గిరిజనులు ఎక్కువగా ఉండటంతో వారి ఆరోగ్యం కోసం రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికోసం ,ప్రతి నిత్యం ప్రజలకోసం పని చేస్తానని ఆయన అన్నారు.నన్ను నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని జాలె నరసింహారెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్రెడ్డి సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ అందేవిదంగా కృషి చేస్తానని అన్నారు. దేవరకొండ ప్రాంతం వెనుకబడ్డ ప్రాంతంగా పేరు ఉందని, ఈ ప్రాంతాన్ని



దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో అభివృద్ధికోసం ప్రతినిత్యం పాటు పడతానని అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిభిరంలో రక్తదానం చేసిన ప్రతీ కార్యకర్తకు ,ప్రతి ఒక్కరికీ పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరంలోకి అడు గిడుతున్న సందర్భంగా అందరూ సుఖ శాంతులతో , సంతోషంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాద్య నాయక్, ఎండి సాదిక్, మల్లయ్య, వెంకులు, రంగయ్య, బాలు, రామ కృష్ణారెడ్డి, హనుమ ,నాగేశ్వర్రావు, రమేష్, పాప మకట్లాల్, సోమని శంకర్, సుభాష్, రాము, విజయ్, మోతీలాల్, నాగరాజ్, అప్పరాజ్ రాజు, పంతులాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపిజివిబి ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ పథకాలపై అవగాహన

మర్రిగూడ,31డిసెంబర్,(ప్రభాతవార్త):



ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మర్రిగూడ బ్రాంచ్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం మండలంలోని తిరుగండ్లపల్లి, వట్టిపల్లి గ్రామాలలో బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ తులసీరావు అధ్యక్షతన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్భారత్, వ్యవసాయ పరికరాలు, ఆరోగ్య శిభిరాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా బ్యాంకుకు అను సంధానమైన కొన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలకు గురించి తెలుసుకొని బ్యాంకులను సంప్రదించి లబ్ధి పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్రెడినడ, ఖాతాదారులు ఎడ్ల కాశయ్య, కళ్ల రాంరెడ్డి, ఉప్పు బుచ్చప్ప, తుప్పరి యాదయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసం పోటీపడాలిః మాజీ ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 31:



ఎన్నికల్లో ఓట్ల కోసం పోటీ పడిన విధంగానే నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పోటీపడాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల కాలంలో హాలియా, నందికొండ మున్సిపాలిటీలలో 250 కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చానని, నియోజకవర్గానికి మరో 350 కోట్ల అవసరం ఉన్నాయిన, దానిని నూతన ఎమ్మెల్యే కృషి చేసి తేవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే 6 గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై ఎమ్మెల్యేదే అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం యాదవులకు గొర్రెల యూనిట్ల మంజూరు చేయాలని, లేదా డీడీలు కట్టిన వారికి తిరిగి చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ట్రైకార్ చైర్మన్ రాంచందర్ నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, జటావత్ రవినాయక్, తాటి సత్యపాల్, వద్దే సతీష్రెడ్డి, నల్లగొండ సుధాకర్, మెరుగు రామలింగయ్య, సురభి రాంబాబు, ఉర్లగొండ వెంకటయ్య, రావుల లింగ్య, అనుముల శ్రీనివాస్రెడ్డి, రామలింగయ్య, కిలారికృష్ణయ్య, జక్కల రమేష్ పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రవీంద్రకుమార్

దేవరకొండ,31డిసెంబర్,(ప్రభాతవార్త):



దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ,దేవరకొండ మాజి ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ నూతన ఏడాదిలో అనుకున్న లక్ష్యాలను సాధించాలని, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పి నూతన సంవత్సరానికి హృదయపూర్వక స్వాగతం పలుదామని తెలిపారు. ఈ ఏడాదిలో అందిరి కలలు సాకారం కావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని రవీంద్రకుమార్ పేర్కొన్నారు.

# మూఢ నమ్మకాలపై ప్రజలను చైతన్యపరచాలి

హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 31:

మూఢ నమ్మకాలపై గ్రామాల్లోని ప్రజలనుచైతన్య పరచాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులపై ఉందని మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి సభ్యులు జి.మోహన్ డిమాండ్ చేశారు. అనుముల మండలం రామడుగు గ్రామాన్ని ఆదివారం సందర్శించి మంత్రాల నేపంతో నాగెళ్లి లచ్చయ్యను అదే గ్రామానికి చెందిన అదే సామాజిక వర్గం వారు పగిళ్ల మార్కొండయ్య, పగిళ్ల మల్లేష్, పగిళ్ల శంకరయ్య మరికొంత మంది మంత్రాలు చేసి చంపాడన్న నేపంతో ముకుమ్మడిగా దాడిచేసి కరెంటు స్తంభానికి కట్టి కొట్టాడని మానవ హక్కు వేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయినట్లు గ్రామస్థులు తెలిపారని, దానికి లచ్చయ్య కుటుంబమే కారణమని దాడి చేయడం సరికాదన్నారు. అకుటుంబంపై తిరిగి మళ్లీ దాడి



చేస్తారని అభద్రతత భావంతో ఉన్నారని, వారికి రక్షణ కల్పించాలని పోలీస్ వారిని డిమాండ్ చేశారు. దాడి చేసిన వారందరింపై వెంటనే చర్యలు తీసుకోవాలని పెట్టిన కేసులపై సత్వర న్యాయ విచారణ పూర్తి చేయాలని కోరారు. గ్రామాన్ని సందర్శించిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిమోహన్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి వీరాస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు అద్దంకి దశరథ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాలె నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు

చందంపేట,31డిసెంబర్,(ప్రభాతవార్త):



మండలంలోని ముర్పునూతలలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పిసిసి సభ్యులు,పిసిఎస్ చైర్మన్ జాలె నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్ప తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆది వారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు రాజేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం నరసింహారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గం ఉపాధ్యక్షులు లోకసాని మన్మధ రెడ్డి, ఎన్ఎస్యుఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హున్యా నాయక్, కృష్ణారెడ్డి, నరేందర్రెడ్డి, నాగిల్ల చిన్ని కృష్ణ, విజయందర్ రెడ్డి, అబ్బానోని రమేష్, తోటపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పౌరోహిత విద్యావిభూషణ్ పురస్కారం

నార్కట్పల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

మండలంఒని మాండ్ర గ్రామానికి చెందిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరసింహా చార్యులకు మరో పురస్కారం వరించింది.హైద్రాబాదులోని చిక్కడపల్లి త్యాగరాజ గాన సభలో జరిగిన తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వారు నిర్వహించిన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తమిళనాడు మరియు ఒరిస్సా తెలుగు సంస్కృతి సాహితీ జాతీయ పురస్కారోత్సవాలలో భాగంగా ఆయనను జాతీయ అర్చక పౌరోహిత విద్యా విభూషణ్ పురస్కారంతో సత్కరించారు.కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మాచారం గౌరిశంకర్ , చైర్మన్ రాజేశ్వరి, రచయిత నటుడు దర్శకుడు వేము చందనం డా॥చిత్రాలగురు మూర్తి, సిద్ధాంతి రథం మదనాచారి, వేదాల రవీందర్ నాద్, ప్రముఖ రచయిత సురవల్లి విజయ, వేల్పుల అన్నపూర్ణ, సినీ ఆర్టిస్ట్ సయ్యద్ ఘని భాషా,హ్యాపీ సేవా సంస్థ చైర్మన్ బానావత్ రవినాయక్, సిరికొండ నరసింహ రాజ్, అన్నమోజు శారద, గట్టోజు విక్రమ్ శర్మ, పుర ప్రముఖులు, పురస్కార గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ

నాగార్జునసాగర్, డిసెంబర్ 31, (ప్రభాతవార్త):



నందికొండ పట్టణ ప్రజలకు 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించి నందికొండ పట్టణ ప్రజలకు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు.

## నందికొండ మున్సిపాలిటీ కమీషనర్ బదిలీ


నాగార్జునసాగర్, డిసెంబర్ 31, (ప్రభాతవార్త):



నందికొండ మున్సిపాలిటీ కమీషనర్ ప్రభాకర్‌రెడ్డి బదిలీపై జిహెచ్ఎంసి హైదరాబాద్‌కు బదిలీపై వెళ్ళారు. ఆయన స్థానంలో హాలియా మున్సిపాలిటీ కమీషనర్ వీరారెడ్డి నందికొండ మున్సిపాలిటీకి ఇంచార్జీ కమీషనర్‌గా కొనసాగనున్నారు. నందికొండ మున్సిపాలిటీకి కొంతకాలంగా పనిచేసే అవకాశం లభించడం నాకు సంతోషాన్ని కలిగించిందని అన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

కట్టంగూర్, డిసెంబర్ 31,(ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన పెద్ది రాములుగౌడ్ అనారోగ్యంతోపాటు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండగా సమిష్టి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25కెజీల బియ్యంతోపాటు 13 రకాల నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గోగు బాలసైదులు, పల్స సందీప్‌గౌడ్, యర్కల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుత్తా అమిత్ పుట్టిన రోజు వేడుకలు

**చిట్యాల, డిసెంబర్ 31,ప్రభాతవార్త:** తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా



సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాల్‌లో ఘనంగా నిర్వహించారు. గుత్తా యువసేన జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, కూరెళ్ళ లింగస్వామి, పొన్నం లక్ష్మయ్య, కల్లూరి మల్లారెడ్డి, మెండె సైదులు, కొలను వెంకటేశ్ గౌడ్, పోలేపల్లి సత్య నారాయణ, షీలా సత్యనారాయణ, పల్లపు బుద్ధుడు, రంగా వెంకటేశ్వర్లు, ఆవుల ఆనంద్, కోనేటి ఎల్లయ్య, ఉప్పల విజయ్, కెనాల్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**గుత్తా అమిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ:**

శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు, గుత్తా వెంకటిరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా చిట్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ మలిదశ ఉద్యమనేత టిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి గౌడ్, సీనియర్ నాయకులు రూపాని యాదయ్య, రూపాని భిక్షమయ్య, జన్నపాల శ్రీను, యువజన నాయకులు పాకాల దినేష్, మాజీ వార్డు సభ్యులు జన్నపాల గోపాల్ తదితరులు ఉన్నారు.

# నకిరేకల్ నియోకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే వీరేశం శుభాకాంక్షలు

నకిరేకల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా నకిరేకల్ నియోజకవర్గం ప్రజలకు ముందస్తుగా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.2023 గడీల పాలన అంతం చేసి ప్రజా పాలనకు ప్రజలకు పట్టం కట్టారని గుర్తు చేశారు. ఈ2024సంవత్సరంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలుపుతాం అన్నారు.. గత ఏడాది అంతా సుఖ సంతోషాలతో గడిచినట్లే....ఈ ఏడాది మీ కుటుంబాలు సుఖ శాంతులతో విలసిల్లాలని కోరుతున్నా. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు నామీద పెట్టిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని తప్పకుండా ఒమ్ము చేయకుండా నియోజవర్గ అభివృద్ధికే కృషి చేస్తాను అన్ని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు పెట్టుకోండి. ఆలక్ష్యాలను అందుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోండి. వచ్చే ఏడాది నాటికి వాటిని మీరు చేరుకునేలా కష్టపడండి. 2023వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ... 2?0?2?4?లోకి అడుగు ఎడుతున్న రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని కోరుతూ...అందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు వేముల వీరేశం.

## మండల ప్రజలకు జడ్పీటిసి బలరామ్ శుభాకాంక్షలు

కట్టంగూర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త



కట్టంగూర్ మండల ప్రజలందరికీ నూతన సంవత్సర-2024 శుభాకాంక్షలు తెలిపారు కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్. ఈ సందర్భంగా జడ్పీటిసి బలరామ్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలన్నారు. 2024 కొత్త సంవత్సర వేళ సరికొత్త ప్రణాళికలతో మరింత ముందుకు వెళ్లి విజయం సాధించాలని, అనుకున్న పనులు సంకల్పశక్తితో సాధించాలని కోరారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే గత చేదు అనుభవాలను ఎప్పటికీ గుర్తు చేసుకోకూడదని కేవలం భవిష్యత్తు ప్రణాళిక పై దృష్టి సారిస్తే అందరూ తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. అలాగే ఈ నూతన సంవత్సరం వేళ ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం వెల్లి విరియాలని కోరు కుంటున్నట్లు చెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగులు పరీక్షల్లో విజయం సాధించి జీవితంలో రాణించాలని, తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

## ఘనంగా శ్రీ హనుమద్గాయత్రి యజ్ఞ మహోత్సవం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త





నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ గుండెపూడి జానకి రామశర్మ , సహాయ అర్చకులు ఉత్తరపల్లి నర్సింహాచార్యులు, కార్తీక్ శర్మ, మణికంఠాచార్యుల అర్చకత్వంలో ఆదివారం శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు అనంతుల నాగరాజు గురుస్వామి, నడింపల్లి శ్రవణ్ కుమార్ గురుస్వాముల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హోమం కార్యక్రమంలో ఆలయంలోని స్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ నిత్యకైంకర్యాల అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్వామి వారి విగ్రహ సన్నిధిలో శ్రీ గణపతి పూజ, పుణ్యహావాచనం, శ్రీ హనుమాన్ సింధూర పంచామృతాభిషేకము, అష్టోత్తర శతనామావళి పూజ, యజ్ఞం తదుపరి అన్నప్రసాద వినియోగం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో వివిధ రూపాలలో సహాయ సహకారాలు అందించిన దాతలు బండారు రగణేష్ సారిక టెక్స్‌టైల్స్, ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మ, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల రవీంద్ర, ఇం ప్రకాశ్ , ఇదుకుళ్ల శ్రీనివాస్, ఔతరాజు ప్రవీణ్, పసునూరి దయాకర్ , సంతోష్, నడింపల్లి కిరణ్, ఏకబోయిన మల్లేష్, పసునూరి రమేష్, ఆంజనేయ అయ్యప్ప స్వామి మాలాధరులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిండి ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

సర్పంచి మేకల సాయమ్మకాశన్న

డిండి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



డిండి ప్రజలందరికీ నూతన సంవత్సర-2024 శుభాకాంక్షలు తెలిపిన డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న. ఈసందర్భంగా సర్పంచి మాట్లా డుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలన్నారు. 2024 కొత్త సంవత్సర వేళ సరికొత్త ప్రణాళికలతో మరింత ముందుకు వెళ్లి విజయం సాధించాలని, అనుకున్న పనులు సంకల్పశక్తితో సాధించాలని కోరారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే గత చేదు అనుభవాలను ఎప్పటికీ గుర్తు చేసుకోకూడదని కేవలం భవిష్యత్తు ప్రణాళిక పై దృష్టి సారిస్తే అందరూ తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. అలాగే ఈ నూతన సంవత్సరం వేళ ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం వెల్లి విరియాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు,రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని, నియోజకవర్గం, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు,నిరుద్యోగులు పరీక్షల్లో విజయం సాధించి జీవితంలో రాణించాలని,తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

## జిల్లా ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలన పోయి తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన వచ్చిందని అన్నారు.దీంతో ప్రజలకు మంచి రోజులు వచ్చాయని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో మరిన్ని సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడుతామని వ్యాఖ్యానించారు.కొత్త సంవత్సరంలో సరికొత్త లక్ష్యాలతో అన్నింట్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ప్రజలంతా తమ కుటుంబ సభ్యులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను ఆనంద ఉత్సవాల మధ్య ఇంట్లోనే జరుపుకోవాలని కోరారు.ఈ సందర్భంగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల సమస్యల కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం

మిర్యాలగూడ, డిసెంబర్ 31 (ప్రభాతవార్త)
విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని మిర్యాలగూడ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ డబ్బీకార్ మల్లేష్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ గిరిజన బాలికల, బాలుర సంక్షేమ హాస్టల్‌లో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్‌తో కలిసి బహుమతులు అందజేశారు. అనంతరం స్వాతంత్ర్య ప్రజాస్వామ్యం సోషలిజం ఆశయాలు కలిగిన పతాకాన్ని డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ ఎగురవేశారు. ఈ సందర్భంగా మహాయోధులు భగత్‌సింగ్, అంబేద్కర్ చేగువేరా జ్యోతిరావు, సావిత్రిబాయ్‌పూలేల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం విద్యార్థులకు పెనుశాపంగా మారే ప్రమాదం ఉందని, తక్షణమే రద్దు చేయాలని, పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ వరకు విద్యార్థులు పలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు



కొర్ర సైదానాయక్, జిల్లా కమిటి సభ్యులు వీరన్న, ప్రసన్న, రవిమణి, కల్పన, రాధిక, అంజలి, స్వాతి, కావ్య, మాధవి, దేవి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ఉత్తమ ప్రతిభకనబర్చి ఉన్నతస్థాయికి ఎదగాలి

పచ్చారిగడ్డ(మిర్యాలగూడరూరల్), డిసెంబర్ 31 (ప్రభాతవార్త)
క్రీడల్లో ఉత్తమ ప్రతిభకనబర్చి ఉన్నతస్థాయికి ఎదగాలని నల్లగొండ జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ సభ్యులు, సర్పంచ్ పాశం నర్సింహ్మారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం జేత్యాతండా గ్రామపంచాయతీ పరిధిలోని పచ్చారిగడ్డకు చెందిన యువకులకు నర్సింహ్మారెడ్డి షటిర్ట్స్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులు క్రీడా పోటీల్లో రాణించాలని, యువత విద్యతో పాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బేస్‌బాల్ అసోసియేషన్



ప్రధానకార్యదర్శి చిర మల్లేష్‌యాదవ్, వార్డుమెంబర్ చిరుమళ్ళ గోపి తదితరులు పాల్గొన్నారు.

# రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న జంట

మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 31 (ప్రభాతవార్త)
గుర్తు తెలియని యువతీ యువకుడు రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మిర్యాలగూడ రైల్వేస్టేషన్ పరిధిలోని మిర్యాలగూడ-కొండ్రపోలు 115/3-4 కిలోమీటర్ వద్ద వెలుగు చూసింది. రైల్వే ఎస్ఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ నుంచి జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన యువతి(25), యువకుడు(30) శనివారం రాత్రి మిర్యాలగూడ రైల్వేస్టేషన్ పరిధిలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటన స్థలికి వెళ్లి ఇద్దరి మృతదేహాలను మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుల వద్ద రైల్వే టికెట్ మినహా ఎటువంటి ఆధారాలు లేవని, వారి ఆచూకీ కోసం విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కామ్రేడ్ పశ్య వెంకటరెడ్డి జీవితం ఆదర్శప్రాయం

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 31 (ప్రభాతవార్త)



కమ్యూనిస్ట్ నాయకుడిగా, ఆధ్యాత్మిక సేవకుడిగా దివంగత పశ్య వెంకటరెడ్డి జీవితం ఎందరికో ఆదర్శప్రాయమని సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ సాయుధ పోరాటయోధులు కామ్రేడ్ దొడ్డా నారాయణరావు అన్నారు. ఆదివారం ఇటీవల అకాల మృతి చెందిన సిపిఐ హుజూర్‌నగర్ పట్టణ నాయకులు పశ్య వెంకటరెడ్డి చిత్రపటానికి ఆయన నివాసగృహంలో పూలమాలలువేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను ఓదార్చి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధపోరాటంలో వెంకటరెడ్డి కుటుంబసభ్యులు పాల్గొని ఉద్యమాలు చేసిన విషయం గుర్తు చేశారు. నాటినుండి వెంకటరెడ్డి కుటుంబం విలువలు కలిగిన కమ్యూనిస్ట్ కుటుంబంగా, నమ్మిన సిద్ధాంతాల కోసం పని చేస్తున్నారన్నారు. వెంకటరెడ్డి మరణం హుజూర్‌నగర్ ప్రాంతంలో పార్టీకి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లాకార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్, జాతీయ మహిళ సమాఖ్యజిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, పార్టీ మహిళ నాయకురాలు పశ్య పిచ్చమ్మ, దేవరం సుజాతలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 31 (ప్రభాతవార్త)
హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలోతెలియజేశారు. రాబోయే 2024 నూతన సంవత్సరం అన్నివర్గాల ప్రజలకు సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో విలసిల్లాలని కోరుకుంటున్నానన్నారు. తెలంగాణతొలి ముఖ్యమంత్రి, మాజీ సిఎం కెసిఆర్ ఆరోగ్యం కుదుటపడి నిండునూరేళ్ల తెలంగాణ ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్



పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరు పార్టీ అధికారంలో లేకపోయినా ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యంగా పార్టీలోఉన్న యువత రాజకీయ భవిష్యత్ రాబోయే రోజుల్లో ఉజ్వలంగా ఉంటుందని, ఇది పార్టీకి విరామ సమయంలాంటిదని అందరు ఐక్యంగా కలిసి పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పోటీ పరీక్షల్లో విజేతలుగా యువత నిలిచే విధంగా చదివి తల్లిదండ్రులకు, పుట్టిన ప్రాంతానికి పేరు తేవాలని కోరుకుంటు అందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## 60 కుటుంబాలు కాంగ్రెస్‌పార్టీలో చేరిక

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 31 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ మున్సిపాలిటీపరిధిలోని మాధవరాయినిగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకుల 60కుటుంబాలు కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మోదాలసైదులు ఆధ్వర్యంలో ఆదివారం ఆ పార్టీలకు రాజీనామాచేసి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గామశాఖ అధ్యక్షుడు మోదాలసైదులు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ పేద, బడుగువర్గాల సంక్షేమం కోసం ఆరుగ్యారంటీలను అమలుచేస్తూ వారి పేదరికాన్ని దూరంచేయడానికి కృషి చేస్తుందన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మాదవరాయినిగూడెం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందిగామ శ్రీనివాస్, మోదాలవెంకన్న, మేకల సైదులు, గడ్డం అంజయ్య, ఆవుల వీరేశ్, రౌతు మురళి, మేకల రాజారావు, చప్పిడి సావిత్రి, గడ్డం వెంకటమ్మలతోపాటు పార్టీలో చేరిన నందిగామ పాపయ్య, మేకల పెద వెంకటేశ్వర్లు, చింతలచెరువు లింగయ్య, శ్రీపాద వెంకటాచారి, ఆవుల సురేష్, ఆవుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

త్రిపురారం, 31డిసెంబర్, (ప్రభాతవార్త):



మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్త నారాయణ సతీష్‌రెడ్డి తండ్రి నారాయణ నర్సిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో సాగర్ మాజీ శాసన సభ్యులు నోముల భగత్‌కుమార్ ఆదివారం నర్సిరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట నిడమనూరు ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బి.నరేందర్, పాక్స్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న యాదవ్, మాజీ చైర్మన్ గుండెబోయిన కోటేష్ యాదవ్, నాయకులు సతీష్, సైదులు, వెంకన్న, నవీన్‌రెడ్డి, వినోద్ కుమార్, రమేష్, రామ్‌రెడ్డి, ఖాసీం, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## నేటి నుండి దండు మైసమ్మ ఆలయంలో పూజలు ప్రారంభం

ఆత్మకూర్ఎస్, డిసెంబర్ 31, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయంలో ఆదివారం నుండి కుంకుమ పూజలు ప్రారంభం అయినట్లు ఆ లయ ఈ.ఓ. కుషలయ్య తెలి పారు. ఇటీవల నూతనంగా నిర్మి ంచిన ఆలయం ప్రారంభం త ర్వాత శాస్త్రోక్తంగా ప్రత్యేక ప ూజలు నిర్వహించే కార్యక్రమంలో బాగంగా 51 శ్రీచక్రాలతో కుంకుమ పూజలు ప్రారంభించినట్లు తెలిపారు. మహిళా భక్తులు దంపతులు ప్రతి ఆది గురువారాలలో పూజలు నిర్వహిస్తున్నట్లు భక్తులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నగేష్, సైదులు, శ్రీనివాస్, పూజారులు, సతీష్, కిరణ్, రమేష్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

మోతె, డిసెంబర్ 31, (ప్రభాతవార్త):

ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మోతె మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముప్పాని ఆశ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే మార్గంలో ముందుకు సాగాలన్నారు. అధికారులు నీతి నిజాయితీతో పనిచేయాలని, అధికారులు వసూలు పాల్పడుతున్నారని బయటికి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరిని వదిలేదే లేదన్నారు. అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరిని వదిలేదే లేదన్నారు. అధికారులు పనిచేసేటప్పుడు అది వాస్తవమా కాదని తెలుసుకొని పని చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు పార్టీల అతీతంగా పనిచేసే ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరు గ్యారెంటీల ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయి అన్నారు. ఎలాంటి ఘర్షణలకు పాల్పడకుండా ఐదు సంవత్సరాలు కలిసికట్టుగా పనిచేసే అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా మండలానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్



పద్మావతికి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పందిల్లపల్లి పుల్లారావు, తహసీల్దార్ ప్రకాష్‌రావు, ఎంపీడీఓ హరిసింగ్, సూపరిడెంట్ వెంకటచారి, ఎంఈఓ గోపాలరావు, ఏఈలు మణికంఠ, రంగారావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

కొండమల్లేపల్లి 31 (ప్రభాతవార్త



అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోషియేషన్ ఏఐటియూసి ఆధ్వర్యంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు మెమోరాండం సమర్పించారు. ఆదివారం మండల సమావేశానికి వచ్చినటువంటి ఎమ్మెల్యేను అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎంపిడిఓ కార్యాలయం వద్ద కలిసి ఆయనకు బొకెలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించి వినతిపత్రం అందజేశారు. ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో ప్రకటించిన అంగన్‌వాడీల వేతనం రూ.18 వేలను అమలు చేయాలని ఆయన కోరారు. 24 రోజులు చేసిన సమ్మె కాల వేతనం ఇప్పించాలని అన్నారు. స్పందించిన ఎమ్మెల్యే అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్, అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏడమ సుమతమ్మ, ప్రాజెక్టు అధ్యక్షురాలు కోట్ల శోభ, అంగన్‌వాడీ నాయకులు విజయలక్ష్మి, జ్యోతి, జయంతి, అంజలి, విజయ, కవిత, భారతమ్మ, అనురాధ, సుజాత, కీర్తి, ధనమ్మ, వెంకటమ్మ, భారతి, హసీనా, ధనలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# దశలవారీగా గ్రామాలను అభివృద్ధి చేస్తాం

శాలిగౌరారం 31 (ప్రభాతవార్త



శాలిగౌరారం(సాకర్ల) వద్ద నుండి గురజాల గ్రామం వరకు ఐదు కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డుకు స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదివారం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలిగౌరారం మండలాన్ని అన్ని రంగాలలో దశలవారీగా అభివృద్ధి చేస్తానని శంకుస్థాపన చేసిన రోడ్డు నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాపాలనలో ప్రజలు తమ దరఖాస్తులను స్వీకరించుకోవాలని పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అవగాహన కల్పించాలని అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ, ఏఇ, ఎంపిడిఓ, వివిధ శాఖల అధికారులు, జడ్పిటిసి ఎర్ర రణీల యాదగిరి, స్థానిక సర్పంచ్ బట్ట హరిత, ఎంపిటిసిలు జోగు సైదమ్మ, నక్క శంకరమ్మ, నోముల జనార్దన్, సర్పంచ్‌లు ఐంతియాజ్, అల్లి సైదులు, బండారు మల్లయ్య, టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, డిసిసి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సమరంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమురయ్య, ఎస్సి సెల్ అధ్యక్షులు నరేష్, కాంగ్రెస్ నాయకులు గోదల నరేందర్‌రెడ్డి, చాడ సురేష్‌రెడ్డి, మారం వేణుగోపాల్‌రెడ్డి, వేముల గోపినాథ్, మంగదుడ్ల శ్రీనివాస్, వడ్లకొండ పరమేష్, జహంగీర్, బొడ్డు నగేష్, దేవరకొండ జయరాజు, మాచర్ల శ్రీనివాస్, లోడంగి మహేష్, కట్లకుంట్ల రమేష్, వేముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయి: ప్రభుత్వ విప్

ఆలేరు, డిసెంబర్ 31, (ప్రభాతవార్త):



మానసిక వికాసానికి క్రీడలు ఎంతో ద్రోహం చేస్తాయని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం రోజున పట్టణ కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య ఆధ్వర్యంలో 49వ జూనియర్ యాదాద్రి బువనగిరి జిల్లా స్థాయి కబడ్డీ బాల, బాలికల సెలక్షన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరును అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. పూల నాగయ్య క్రీడలకు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, కేసరి యూత్ అధ్యక్షులు రేగు బాలనర్సయ్య, ఎమ్మెస్ విజయ్‌కుమార్, ఆవవరం మోహన్‌రావు, గోలనకొండ ఉపసర్పంచ్ మైసయ్య, రిటైర్డ్ టీచర్ పరిగెల రాములు, తదితరులు పాల్గొన్నారు.

పోటో: ఎస్ఆర్‌పిటి 10

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

తుర్కపల్లి (ప్రభాతవార్త):


తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప కొండపైన అయ్యప్ప



సన్నిధాన సభ్యులు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి దొంకెన రాజు గౌడ్ సహకారంతో శ్రీ అయ్యప్ప మహా పడిపూజను పెండెం శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామిని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా అయ్యప్ప కొండపైకి తీసుకువచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజ, అమ్మవారి పూజ, శ్రీ అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు నిర్వహించి పడిపూజను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప నామస్మరణతో తుర్కపల్లి అయ్యప్ప కొండ ప్రాంతమంతా మారుమోగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు తిప్పారం నాగేష్, తిప్పారం బ్రహ్మం, దొమ్మాట భాస్కర్, బోరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి, నామాల రాజు గౌడ్, కంసాని రాజేష్, నామాల అక్షిత్, బోయిని కుమార్, జూపల్లి గణేష్, కట్కూరి రాజు గౌడ్, కట్కూరి మణికంఠ, కూరెళ్ళ సందీప్ చారి, కూరెళ్ళ శ్రీనివాస్, వంగాల ఉదయ్, కార్తీక్, కొసర బోయిన బాలకృష్ణ, వినోద్, అన్నోజు సిద్దయ్య చారి, సురేష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, తుర్కపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్, కలాసికం అమరేందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శశికళ మృతి కుటుంబానికి తీరనిలోటు

పెన్‌పహాడ్, డిసెంబర్ 31, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన నల్లగంతుల శశికళ మృతి కుటుంబానికి తీరనిలోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్యలు అన్నారు. శనివారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందిన మన తెలంగాణ రిపోర్టర్ నల్లగంతుల సైదులు బార్య నల్లగంతుల శశికళ మృతి చెందగా ఆదివారం ఆమె పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుబూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో గజ్జల సైదిరెడ్డి, పొదిల నాగార్జున దంతాల వెంకటేశ్వర్లు, మామిడి వరందాములు, ఉపసర్పంచ్ మామిడి మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రేపు మండలానికి ఎమ్మెల్యే రాక

అడ్డగూడూరు (ప్రభాతవార్త):

మండల కేంద్రంతో పాటు కోటమర్తి గ్రామములో మంగళవారం నిర్వహించే ప్ర జాపాన కార్యక్రమానికి ఎమ్మెల్యే మందుల సామే లు రానున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలబోయిన లింగయ్య యాదవ్ తెలిపారు.



# ఆలయానికి చేరిన అక్షింతల కలశాలు

మునగాల, డిసెంబర్ 31 ప్రభాతవార్త

అయోధ్య నుండి వచ్చిన అక్షింతల కలశాలు ఆదివారం బరాఖత్‌గూడెం గ్రామానికి చేరాయి. ఊరేగింపుగా మేళతాళాలతో మండల పరిధిలోని నర్సింహా పురం శ్రీ కోదండరామస్వామి ఆలయం నుండి నరాల వెంకటేశ్వర రావు, బత్తుల కిరణ్‌లు అక్షింతల కలశాలను నెత్తిన ఎత్తుకుని ఊరేగింపుగా శ్రీ సీతారామచంద్రలింగేశ్వరస్వామి గుడికి తీసుకెళ్లి పూజలు నిర్వహించారు. ఆలయంలో అక్షింతలను భద్రపరిచారు. ఇంటింటికి తిరిగి అక్షింతలను పంపిణీ చేయనున్నారు. ఆలయ అర్చకులు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్షింతల ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం చంద్రారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కుందూరు జనార్ధన్‌రెడ్డి, దేవరం నర్సిరెడ్డి, ఇనుగుర్తి వీరాచారి, భక్తులు పాల్గొన్నారు. అదే విధంగా మండల కేంద్రంలో అయోధ్య రామజన్మభూమి అక్షింతల కలశాలను ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పురవీధుల గుండా ఊరేగింపుగా అక్షింతలను ఆలయానికి తీసుకువచ్చారు.



త్వరలోనే ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ నాయకుల విగ్రహాల ధ్వంసం

అనంతగిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలోని ప్రధాన కూడలి లో శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు జాతీయ నాయకులు మహాత్మ గాంధీ, బాబూ జగ్జీవన్‌రామ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను పాక్షికంగా ధ్వంసం చేశారు. అదే విధంగా గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద గల కూరగాయల మార్కెట్ నందు రూ. 20 వేలు విలువ చేసే కూరగాయలను కూడా చోరీ చేశారు. ఈ విషయమై ఎంపిపి మందూరు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వరరావు, బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుల్లపల్లి వెంకన్న, నాయకులు ఆకారపు కిరణ్, వార్డు సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. విగ్రహాలను ధ్వంసం చేసిన వారు ఎవరైనా సరే వారికి శిక్ష పడేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మెగా డిఎస్సీ ప్రకటన పట్ల హర్షం

అనంతగిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై సమీక్ష నిర్వహించడం పట్ల ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు హర్షం ప్రకటించారు. విద్యారంగంలో అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై దృష్టిసారించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులపై ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం, మెగా డిఎస్సీ నిర్వహించాలని, విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి గ్రామపంచాయితీ, తండాలలో మూతబడిన స్కూళ్లను తెరవాలని



ఆదేశించడం, ప్రభుత్వ పాఠశాలల్లో సర్వీస్ పర్సన్‌లను నియమించాలని ఆలోచించడం, అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో కరెంట్ బిల్లులను బిజినెస్ కేటగిరి నుండి మార్చాలని ప్రయత్నం చేయడం స్వాగతించదగిన పరిణామాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంట్ ఇచ్చే ఆలోచన చేయాలని, ప్రతి ప్రాథమి పాఠశాలకు ప్రధానోపాధ్యాయుల పోస్టును మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సాదా సీదాగా మండల సర్వసభ్య సమావేశం

మఠంపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త




ప్రతి మూడునెలలకొకసారి మండల అభివృద్ధిపై జరిగే మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి ముడావత్ పార్వతి అధ్యక్షతన ఆదివారం మండలపరిషత్ కార్యాలయంలో సాదాసీదాగా జరిగింది. ఈ సందర్భంగా ఆయాశాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఆయాగ్రామాల సమస్యలు వెంటనే పరిష్క రించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎంపిపి పార్వతి మాట్లాడుతూ గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్నవనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం అధికారులతో కలిసి కేక్ కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండల సర్వసభ్య సమావేశంప్రారభం కాగానే పలువురు ఎంపిటిసిలు మండలపరిషత్ నిధులు ఏవి గ్రామాల్లో ఎంతెంత కేటాయించాలని, ఎంపిటిసిలకు ఇచ్చిన నిధులెన్నని వివరాలు తెలపాలని ఎంపిడివో జానకిరాములుకు సమాచార హక్కుచట్టం కింద దరఖాస్తు చేసుకోగా వివరాలు ఇవ్వడంలేదని, ఇచ్చేంత వరకు సమావేశం జరగనివ్వబోమని భీష్మించుకొని కూర్చోగా ఎంపిడివో మీకు కావలసిన సమాచారం ఇస్తామని తెలపడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జానకిరాములు, జడ్‌పిటిసి జగన్‌నాయ క్, ఎంఈవో చత్రునాయక్, ఎంపివో ఉమ, ఏపిఎం సౌజన్య, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి

నడిగూడెం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



మండలంలోని చెన్నకేశవాపురం, కరివిరాల గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఆధ్వర్యంలో భారత వికసిత సంకల్ప యాత్ర ఆదివారం నిర్వహించారు. అకౌంటెంట్ రాఘవప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జన్‌ధన్ అకౌంట్, జీరో అకౌంట్ తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అకౌంట్‌లు లేని వారు లావాదేవీలు నడుపుకోవడానికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు ఖాతాలను తెరవాలన్నారు. ఈ కార్య క్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్, నాయకులు వంగ వీటి శ్రీనివాసరావు, లతీఫ్, పరబ్రహ్మచారి, మేకల నాగరాజు, బండారు శోభారాణి, చల్లా శ్రీను, గీత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ధరఖాస్తుల పంపిణీ

నడిగూడెం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ప్రజాపాలనలో భాగంగా ఐదు పథకాలకు ధరఖాస్తులు చేసుకునేందుకు గాను ఇంటింటికి ధరఖాస్తులను పంపిణీ చేస్తున్నారు. బయట ధరఖాస్తులను కొనుగోలు చేయవద్దని, ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించడంతో అధికారులు ధరఖాస్తుల పంపిణీపై దృష్టి సారించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామపంచాయితీ కార్య దర్శులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి ధరఖాస్తులను అందజేస్తున్నారు. సందే హాలు ఉంటే అక్కడికక్కడే నివృతి చేస్తున్నారు. గ్రామసభల నిర్వహణకు ముందుగానే ధరఖాస్తులను అందజేస్తున్నారు. ఆయా గ్రామాల్లో ధరఖాస్తుల కొరత లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. గత మూడు రోజులుగా నిర్వహించిన గ్రామసభల్లో భారీ సంఖ్యలో ధరఖాస్తులు వచ్చాయి. అధికారులు ఎప్పటికప్పుడు డిజిటలైజేషన్ చేస్తున్నారు.

## విద్యుత్ కార్మిక సంఘం అధ్యక్షుడిగా కిన్నెర సుధాకర్

అనంతగిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఐఎన్‌టియుసి 327 సెక్షన్ యూనియన్ మండల అధ్యక్షుడిగా కిన్నెర సుధాకర్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కందిబండ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యలు, యూనియన్ బలో పేతానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్, ఎస్‌కె గులాం హుస్సేన్, జహీర్, సబ్ డివిజన్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిన్నెర సుధాకర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులు ధన్యవాదాలు తెలిపారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి

నడిగూడెం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

మండల ప్రజలకు ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మండల ప్రజలకు అందాలని కోరారు. భగవంతుడి అనుగ్రహం ప్రజలపై ఉండాలన్నారు. నూతన సంవత్సరంలో జరపతలపెట్టిన పనులన్నీ విజయవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు.



## తైక్వాండో జాతీయస్థాయి పోటీల్లో మెడల్ సాధించిన గమన్‌రెడ్డి

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

చన్‌హోంగ్ ఇంటర్నేషనల్ టైక్వాండో ఫెడరేషన్‌వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి జాతీయ టైక్వాండో(కరాటేలా జరిగే గేమ్) పోటీలో నేరేడుచర్లకు చెందిన కొణతం గమన్‌రెడ్డి అండర్-20 కిలోల విభాగంలో ఆంధ్రప్రదేశ్‌లోని రేపల్లెలో జరిగిన జాతీయస్థాయి పోటీలలో సిల్వర్ మెడల్ సాధించారు. నేపాల్‌లో జనవరి 8-10వరకు జరిగే ఆసియా పోటీలకు అర్హత సంపాదించారు. కోచ్ సుబ్బారావు అలకపూర్ టౌన్‌షిప్‌లో ఉన్న సీట్స్ సంస్థలో శిక్షణ పొందాడు. రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధిం చాడు. అంతర్జాతీయ పోటీలకు సిద్ధం అవుతున్నాడు. గమన్‌రెడ్డి నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి మనవడు. గమన్‌రెడ్డి విజయం సాధించడం పట్ల తల్లిదండ్రులు ఉదయ్‌కుమార్‌రెడ్డి శోభన కుటుంబసభ్యులు, సంస్థ నిర్వాహకులు, స్థానికులు అభినందనలు తెలిపారు.



# అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలి

**మునగాల, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న ఎంపివో భూపాల్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పలువురు సభ్యులు మండల సర్వసభ్య సమావేశంలో ధ్వజమెత్తారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు సభ్యులు ఎంపివో భూపాల్‌రెడ్డి అవినీతిపై ఆరోపణలు చేశారు. సర్పంచ్ చింతకాయల ఉపేందర్ మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్ చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు చేసే విషయంలో ఎంపీవో తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, లంచాలు ఇవ్వనిదే బిల్లులు చేయడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఎంపీవోఁ భూపాల్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని పలువురు సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు లిఖితపూర్వకంగా ఫిర్యాధు చేస్తే ఎంపీవో భూపాల్‌రెడ్డిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. మండలంలో అభివృద్ధి పనులకు ప్రభుత్వంతో చర్చించి నిధుల మంజూరుకు కృషి చేస్తానని, ఎలాంటి సమస ్యలున్నా ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో జడ్పీటీసి నల్లపాటి ప్రమీలా శ్రీనివాస్, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపిడివో విజయలక్ష్మి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు.



# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట**



జిల్లా ప్రజలకు రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని మంత్రి ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలన కార్యక్రమాల ద్వారా ప్రజల ఆర్థిక అభివృద్ధికి ధరఖాస్తులను స్వీకరించి వారికి సంక్షేమ పథకాలు అందజేస్తుందని మంత్రి తెలిపారు. నూతన ప్రభుత్వం అభయహస్తం ద్వారా ఆరు గ్యారెంటీలను అమలుపరిచి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఎత్తిపోతల పథకాలు, చెక్‌డ్యాములను పునరుద్ధరించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధిపరుస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని మంత్రి కోరారు.

# అంగన్వాడీలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే బాలు నాయక్

## ఎమ్మెల్యేను సన్మానించిన ఏఐటియుసి అంగన్వాడీలు

**దేవరకొండ, 31డిసెంబర్, ప్రభాతవార్త:**

అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ,అంగన్వాడీలకు ఎల్లప్పుడూ ఉండగా ఉంటానని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. ఆదివారం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ దేవరకొండ ప్రాజెక్టు ఏఐటియుసి ఆధ్వర్యంలో నూతనంగా గెలిచిన ఎమ్మెల్యే బాలు నాయక్‌ను పట్టణంలో ఘనంగా సన్మానించారు. అనంతరం సమస్యలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విదంగా 18వేల వేతనం వెంటనే ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీలకు అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి ఖచ్చితంగా చేస్తానని తెలిపారు. గత సమ్మె కాలంలో తాను ప్రత్యక్షంగా వారి బాధలు చూశానని కాంగ్రెస్ పాలనలో అంగన్వాడీల బాధలు తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ,జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వనం రాధిక, నాయకులు ఈ. అరుణ, శాంతబాయి, స్వప్న, నాగామణి, సుజాత, గోవిందమ్మ, రెడ్డిబాయి, ఫాతిమా, గోపిక, మంగ, యాదమ్మ, శ్రీదేవి, చంద్రకళ, జయలక్ష్మి, రమావెంకట్, పద్మ, భాగ్య, మనెమ్మ, విజయ, వినోద, కవిత, సుజాత, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వి. ఆంజనేయులు, జె. వెంకట్ రాములు, తదితరులు పాల్గొన్నారు.





# అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

**ప్రభాతవార్త, సూర్యాపేట**



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి స్థానానికి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచించినందున ఉప ఎన్నిక నిర్వహణ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ షెడ్యూల్ వివరాలను వెల్లడించారు. మొదటి ఓటు నమోదు షెడ్యూల్ ప్రచురణ ఈ నెల 30వ తేదీన ఉంటుందని 2024, ఫిబ్రవరి 6వ తేదీ వరకు ధరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ అని, ముసాయిదా ఓటర్ల జాబితా ఫిబ్రవరి 24న, అభ్యంతరాల స్వీకరణకు ఫిబ్రవరి 24 నుండి మార్చి 14 వరకు ఉంటుందని, మార్చి 29న తదుపరి ఓటర్ల తుది జాబితా ఏప్రిల్ 4న ఉంటుందని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 6 వరకు ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. జిల్లాలో నవంబర్ 1వ తేదీ 2023 నాటికి డిగ్రీ పూర్తి అయి మూడేళ్లు పూర్తి అయిన వారు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీకి చర్యలు : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**మునగాల, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

మండలంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కారం చేసి త్వరలో వారికి ఇండ్ల పట్టాలను పంపిణీ చేస్తామని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని మండల జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎమ్మెల్యే ఇండ్ల స్థలాల పట్టాల గురించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో ఆర్డీవోతో చర్చించి అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలను తానే స్వయంగా పంపిణీ చేస్తానని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, గంధం సైదులు, అనంతుల కృష్ణ, సిహెచ్. సీతారాం, బి. గోవర్ధన్, పసుపులేటి సందీప్, ఎస్. గోపి, దస్తగిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు



**కోదాడ రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

గంజాయిని విక్రయించి వినియోగించిన సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ డిఎస్పీ ప్రకాష్ యాదవ్ హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని గంజాయిని గతంలో వినియోగించిన వ్యక్తులకు పాత నేరస్తులకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ బానిసలై తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలను రవాణా చేసిన విక్రయించిన వినియోగించిన సదరు వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై కన్నువేసి వారి భవిష్యత్‌ను కాపాడాలన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్లగొండ అర్బన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**



నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండ నియోజకవర్గ రాష్ట్ర ప్రజలకు నూనతసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలన పోయి తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన వచ్చిందని అన్నారు. దీంతో ప్రజలకు మంచిరోజులు వచ్చాయని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో మరిన్ని సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడుతామని వ్యాఖ్యానించారు. కొత్త సంవత్సరంలో సరికొత్త లక్ష్యాలతో అన్నింట్లో విజయంసాధించాలని ఆకాంక్షించారు. ప్రజలంతా తమ కుటుంబ సభ్యులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను ఆనంద ఉత్సవాల మధ్య ఇంట్లోనే జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అందరికి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

## ఫిబ్రవరి 6 వరకు ఓటర్ల నమోదు కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు

**సూర్యాపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లాల పట్టభద్రుల శాసనమండలి స్థానానికి ఎన్నిక జరుగనున్న నేపథ్యంలో అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ఎన్నిక సంఘానికి సూచించినందున ఉప ఎన్నిక నిర్వహణ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నిక షెడ్యూల్ ప్రచురణ 30.12.2023 ఉంటుందని, దరఖాస్తుల స్వీకరణ చివరి తేదీ 6.2.2024 ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన తేదీ 24.2.2024 అబ్యాఅంతరాల స్వీకరణ తేదీ 24.2.2024 నుండి 14.3.2024 వరకు అలాగే అబ్యాఅంతరాల పరిష్కారం 29.03.2024 తదుపరి ఓటర్ల తుది జాబితా తేదీ 4.4.2024 ఉంటుందని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పిబ్రవరి 6 వరకు దరఖాస్తుల స్వీకరణ అవకాశం కల్పించారని తెలిపారు. జిల్లాలో నవంబర్ 1,2023 నాటికి డిగ్రీ పూర్తయి మూడేండ్లు నిండిన వారందరూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# బెట్టెతండా లిఫ్ట్ నిర్మాణానికి మంత్రి ఉత్తమ్ గ్రీన్ సిగ్నల్

### జడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతీలాల్

### - నిర్మాణస్థలాన్ని పరిశీలించిన నీటిపారుదలశాఖ జిల్లా అధికారులు

### - రూ.36 కోట్ల నిధుల మంజూరీకి నివేదికలు

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త*

పాలకవీడు మండలం బెట్టెతండా లిఫ్ట్ నిర్మాణానికి నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డినుండి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు పాలకవీడు జడ్పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్ విలేకరులకు తెలిపారు.బెట్టెతండా సమీపంలోని మూసీనదిపై నిర్మించతలపెట్టిన లిఫ్ట్ నిరా ్మణస్థలాన్ని ఆదివారం జడ్పిటిసి మాలోత్‌బుజ్జి మోతీలాల్,ఆ గ్రామ సర ్పంచ్ మాలోతు మోతీలాల్‌లతో నీటిపారుదలశాఖ జిల్లా సిఈ రమేష్‌బాబు,ఎస్ఈ నర్సింహారావు,ఇఇ శ్రీనివాస్‌లు పరిశీలించారు.ఈ సందర్భంగా జడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతీలాల్ విలేకరులతో మాట్లా ్డుతూ బెట్టెతండా పరిసర గ్రామాలైన సజ్జా ్జపురం,పాడియాతండా ప్రాంతాలలో తాగునీటి సమస్యల పరిష్కారంతోపాటు 2041 ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే మూసీనదిపై బెట్టెతండా లిఫ్ట్ నిర్మాణానికి అనుమతులుఇప్పించేందుకు పార్లమెంట ్ సభ ్యుడిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషి చేశారు.అప్పుడు అనుమతులు లభించినప్పటికీ ప్రభుత్వ సహకారం అందకపోవడంతో నిధులు మంజూరీ కాలేదు.దీంతో ఈనెల 23న నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్



ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి మరోసారి సమస ్య వివరించినట్లు తెలిపారు.అలాగే ముసిఒడ్డు సింగారం వద్ద మూసీ నదిపై లిఫ్ట్ నిర్మాణం చేపడితే గుడుగుంట్లపాలెం,ఎల్లాపురం,సజా ్జపురంలలో కొంతభాగం భూములకు సాగునీరు అంది సస్యశ్యామలం అవుతాయని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు.బెట్టెతండా లిఫ్ట్‌కు గతంలో రూ.26కోటు ్ల నిర్మాణానికి ప్రతిపాదించగా నేడు రూ.36.40 కోట్ల వ్యయంకానుందని ఈ మేరకే అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నట్లు తెలిపారు.త ్వరలో నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు.తాను కోరినవెంటనే బెట్టెతండా లిఫ్ట్ నిర్మాణానికి జిల్లాస్థాయి అధికారులను పరిశీలనకు పంపడంపట్ల మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బెట్టెతండా గ్రామ,వార్డుసభ్యులు మాలోతు హాతీరాం,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బండావత్ నగేష్,నాయకులు వినోద్,శ్రీను,రమణ,కిషన్,కృష్ణనాయక్ తదితరులున్నారు.

# నేరేడుచర్ల వాసవి క్లబ్ అవార్డుల మోత

### వనితా క్లబ్‌కు ఫస్ట్ సూపర్ బెస్ట్

### - వాసవి క్లబ్‌కు బెస్ట్ క్లబ్

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త*

నేరేడుచర్ల వాసవి మరియు వనితాక్లబ్‌లు సేవారంగంలో అవార్డుల మోత మోగించారు.డిస్ట్రిక్ట్ 104ఏలో నేరేడుచర్ల వాసవి మరియువనితాక్లబ్‌కు ఫస్ట్ సూపర్ బెస్ ్టఅవార్డ్ లభించింది.అలాగే వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ బెస్ట్ అవార్డ్ దక్కించుకుంది.విజయవాడు ఏ ప్లస్ కన్వెన ్షన్ సెంటర్‌లో వైభవోపేతంగా జరిగిన విజయభేరి 2023 అవార్డ్‌ల ఫంక్షన్‌లో నేరేడుచర్ల





వాసవి వనితాక్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలతాకోటేశ్వరరావు,వాసవిక్లబ్ అధ్యక్షులు కొత్తా లక్ష్మణ్,వనితాక్లబ్ ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సంధ్యతో కలిసి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పాలకుర్తి గాయత్రి,ఇరుకుల రామకృష్ణల చేతులమీదుగా అవార్డులు స్వీకరించారు.ఇదేవిధంగా ప్రస్తుత వాసవిక్లబ్ వైస్ గవర్నర్‌గా పనిచేస్తున్న రాచకొండ విజయలక్ష్మికి 2023సంవత్సరానికిగాను ఇంటర్నేషనల్ బెస్ట్ క్యాబినెట్ ట్రెజరర్ అవార్డ్అందు కున్నారు.రీజినల్‌స్థాయిలో,ఇంటర్నేషనల్ స్థాయిలో 180సేవ కార్యక్రమాలకుపైగా చేపటి ్ట అత్యుత్తమ అవార్డులు గెలుచుకున్న వాసవి వనితాక్లబ్ కార్యవర్గా ్గన్ని వాసవిక్లబ్ గవర్నర్ వంగవీటి వెంకట గురుమూర్తితోపాటు ఐపిసి గరిణె అరుణకుమారి,డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కందిబండ వాసంతి,డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాసరావు,వనితాక్లబ్ కోశాధికారి ఈగా భాగ్యలక్ష్మి,వాసవిక్లబ్ ప్రధాన కార్యదర్శులు గజ్జల కోటేశ్వరరావు,పోలిశెట్టి అశోక్,మండల,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్‌రావు,పాల్వాయి రమేష్,కందిబండ శ్రీనివాసరావు,వాసవి మరియు వనితాక్లబ్ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు.

# బూరుగడ్డ శివాలయంలో రూ.4లక్షలతో సిసి రోడ్డు

*హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 31 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో నల్లకట్ట సంతాన కామేశ్వరిసమేత శంభులింగేశ్వర దేవాలయంకు వెళ్లే రహదారిని సిసిరోడ్డుగా మారే ్చందుకు ఎంపి నిధులు రూ.4లక్షలు మంజూరుకాగా ఆదివారం ఆరోడ్డు పనులను దక్షణమద్య రైల్వేబోర్డ్ జోనల్ మెంబర్ యరగాని నాగన్నగౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూరుగడ ్డ గ్రామాభివృద్ధితోపాటు గ్రామంలో ఉన్న వేణుగోపాలస్వామి కోట్లాది రూపాయలను మంజూరుచేసి అభివృద్ధి చేసిన ఘనత మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిదే అన్నారు.వేణుగోపాలస్వామి దేవాలయం కౌలు వసూలుచేసి అత్యవసర కాలంలోఉపయోగించేందుకు ఇచ్చిన ఫిక్ ్సడ్ డిపాజిట్లు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియమించబడిన ఛైర్మన్ ఖరు ్చచేయడం సహించరాని విషయమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సలీమారంజన్,ఉపసర్పంచ్ శీలం ఆదెమ్మ,సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ మేకపోతుల వెంకయ్య,శివాలయం ఛైర్మన్ చిమట చిన సైదులు, నాయకులుయరగాని భిక్షం,గడ్డం నాగయ్య,రాగం



లింగయ్య,బెల్లంకొండ గురవయ ్య,చింతకాయల రాము,దీవెల వెంకన్న,యి ^రగాని నర్సింహారావు,సైదులు,వీరబాబు,నరేందర్,రా ములు,పెద వెంకటి,మట్టపలి ్ల,బత్తిన గోపయ ్య తదితరులు పాల ్గొన్నారు.

## హుజూర్ నగర్




# వైభవంగా లక్షతులసి పూజ

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త*



నేరేడుచర్ల ్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలోని కోదండరామాలయంలో ఆదివారం లక్షతులసి పూజ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహి ంచారు. ఆలయపూజారి హరిసురేష్‌కమార్‌శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో సాంప్రదాయసిద్ధంగా నిర్వహించిన లక్షతులసి పూజ కార్యక్రమంలో భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈకార్యక్రమంలో భాగంగా ప్రముఖ వ్యాపారవేత్త వెంపటి వెంకటేశ్వర్లు ఇచ్చిన విరాళంతో దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ ్య లో పాల్గొనడంతో దేవాలయం కిటకిటలాడింది.

# నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువులు,బియ్యం పంపిణీ

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త*




నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఒక నిరుపేద కుటుంబానికి బియ్యం,నిత్యావసర సరుకులను పంపిణీ ఆదివారం చేశారు.వ ్యున్సిపాల్టీపరిధిలోని రామాపురం శివారులో పూరిగుడిసెలో జీవనం సాగిస్తున్న నిరుపేదలైన ఆవుల కృష్ణయ్య తిరుపతమ్మ వృద్ధ దంపతులకు కుటుంబం గడవనిస్థితిని గమనించిన లయన్ ్సక్లబ్ సభ్యు లు వారికి నెలకు సరిపడే నిత్యావసర వస్తువులు,బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జోన్‌ఛైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి,డిస్ట్రిక్ట్ ఛైర్‌పర్సన్ బట్టు మధు లు మాట్లాడుతూ పూటగడవని దయనీయస్థితిలో ఉన్న పేద కుటుంబాలకు లయన్స్‌క్లబ్ ఎల్లవేళలా అండగాఉండి ఆదుకుంటుందన్నారు.ప్రభుత్వం పేదవర్గాలకు సంక్షేమ పథకాలు అందించేందుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రవ ంలోక్లబ్‌కార్యదర్శి జీలకరరామస్వామి, సభ్యులు లక్ష్మారెడ్డి,చిత్రం విశ్వనాథం,పాశం లుకాస్,రాపోలు నవీన్,వేముల క్రాంతిసిద్ధార్ధలు పాల్గొన్నాంతు.

# మండల అభివృద్ధికి కలిసి పనిచేయాలి : ఎమ్మెల్యే బాలునాయక్

**కొండమల్లేపల్లి 31 ప్రభాతవార్త**

మండల అభివృద్ధికి వివిధ శాఖల అధికారులు అందరు సమన్వయంతో కలిసి పనిచేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి దూదిపాల రేఖ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో జానిగాని తండా, హర్య తండా, పెండ్లీపాకులలో మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదని ఆ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకరాగా ఆయన మిషన్ భగీరథ ఏఈకి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. చిన్న అడిశర్లపల్లిలో విద్యుత్ లో ఓల్టేజీ సమస్య ఉందని సర్పంచ్ శ్రీరాములు, కొల్‌ముంతల్‌పహాడ్‌లో విద్యుత్ లూఫ్‌లైన్ సమస్య, ఫూల్ మీద ఉన్న విద్యుత్ లైన్ తీయించాలని సర్పంచ్ రవినాయక్ ఎమ్మెల్యేను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ శాఖ ఏఈకి త్వరలో ఆ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మన ఊరు-మన బడి ప్రణాళికలో గతంలో జరిగిన పనుల గురించి పూర్తి వివరాలు అందించాలని పిఆర్ ఏఈ ధర్మేంద్రకు ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాపాలన సందర్భంగా తీసుకుంటున్నటువంటి ఆరు గ్యారెంటీల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి పేద కుటుంబానికి అన్ని పథకాలు అందించాలని అధికారులతో అన్నారు. పోలీస్ శాఖ వారు గంజాయి, డ్రగ్స్‌ను పూర్తిగా అరికట్టడంతో పాటు వాటిని వినియోగించే యువతకు కౌన్సిలింగ్ చేయాలని అన్నారు. కొన్ని గ్రామాలలో విక్రయిస్తున్న నాటు సారాను పూర్తిగా అరికట్టాలని అన్నారు. కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్‌లలో ఏలాంటి అవినీతి లేకుండా పార్టీలకతీతంగా అర్హత ఉన్న అందరికి అందజేస్తామని అన్నారు. రేషన్ కార్డు లేని వారు తెల్ల పేపర్‌పై కుటుంబ సభ్యుల వివరాలను రాసి గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాలలో అందజేసి ఆరు గ్యారెంటీలను పొందవచ్చని అన్నారు. అధికారులు పారదర్శకంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డితో కలిసి పదవికాలం పూర్తవుతున్న సర్పంచ్‌లందరిని శాలువాతో ఘనంగా సన్మానించారు. వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యేకు బొకెలు ఇచ్చి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ, ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మెన్ డా.వేణుధర్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్, ఎంపిడిఓ బాలరాజురెడ్డి, తహసీల్దార్ దివ్యరెడ్డి, సిఐ రాఘవేందర్‌రెడ్డి, ఎస్ఐ వీరబాబు, వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



# నేవూరి ధర్మేందర్‌రెడ్డికి ఓయూ డాక్టరేట్

**మోత్కూర్ ప్రభాతవార్త:**



ఉస్మానియా యూనివర్సిటీ ప్రభుత్వ పాలనా శాస్త్రం నుండి పీహెచ్‌డీ చేసినందుకు నేవూరి ధర్మేందర్ రెడ్డికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డు ప్రకటించింది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వహణ, అమలు తీరుపై పరిశోధన చేసినందుకు గాను ధర్మేందర్ రెడ్డికి ఈ డాక్టరేట్ అవార్డును యూనివర్సిటీ ప్రధానం చేసింది. ధర్మేందర్ రెడ్డిది యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూర్ మండలానికి చెందిన దాచారం గ్రామం, ధర్మేందర్ ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్‌వీ విద్యార్థి విభాగం కీలక నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. ప్రస్తుతం ఈయన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ నాయకుడిగా ఉన్నారు. ధర్మేందర్ రెడ్డికి డాక్టరేట్ రావడం పట్ల పలువురు మిత్రులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అభినందించారు.

---

# మృతుని కుటుంబానికి గౌటే ఫౌండేషన్ సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలో గౌటే ఫౌండేషన్ ఆదివారం మృతుని కుటుంబానికి సాయం అందించి పరామర్శించారు. మృతుడు ఎర్ర గోకుల బాల ముత్తయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేయగా కుటుంబ సభ్యులు గౌటే ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు చెప్పారు. రాంగళ్ళ శ్రీనివాసులు, పెద్ద ప్రభాకర్, ఎర్రగోకుల జస్వంత్, గోకుల మల్లయ్య, ఎర్రగోకుల నాగార్జున, బాచి కృష్ణ, కనకయ్య, వరిమడ్ల మల్లేష్, గుర్రం బాబు, పొంటికూర చింటూ, నరసయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో బెల్టులు సాధించిన సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు

**మోత్కూర్ ప్రభాతవార్త:**



ఆదివారం మోత్కూర్ పట్టణ కేంద్రంలోని సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో షిటూరియో ఇంటర్నేషనల్ కరాటే డు ఆధ్వర్యంలో కరాటే పోటీలను నిర్వహించడం జరిగింది. గత ఆరు మాసాలుగా శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు ఆదివారం కరాటే బెల్టులు సాధించారని సీనియర్ కరాటే మాస్టర్ అన్నపు వెంకట్ తెలిపారు. బెల్టులు సాధించిన విద్యార్థులు వివరాలు జె.శివ, డి.కృష్ణ సాయి బ్రౌన్ బెల్టులు సాధించారు. అలాగే కే.క్రితిక్ రెడ్డి, ఎం.మనుతేజ్, ఈ.అఖిల్ తేజ్, ఆర్.విక్రాంత్, ఓ.మానస, జి.మౌనిక, ఓ.వైష్ణవిలు ఆరెంజ్ బెల్టులు సాధించారు. అలాగే పి.ప్రత్తిక్ష, పి.వి.దీక్ష, జె.రక్షణ, ఎస్.సాత్విక, ఏ.రాకేష్, బి.నక్షత్ రెడ్డి, జె.చందు, సిహెచ్.హరికృష్ణ, ఏ.శివశంకర్‌లు యెల్లో బెల్టులు సాధించారు. బెల్టులు సాధించిన విద్యార్థులను కరాటే గ్రౌండ్ మాస్టర్ పి.బాలరాజు, సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ బి.రవీందర్ రెడ్డి అభినందించారు.

# అనుమతి లేకుండా చెట్టు నరికేసారంటూ రైతు ఫిర్యాదు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం బొండ ^గుల రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ పట్టా భూమిలో తన అనుమతి లేకుండా 20 సంవత్సరాలకు పైగా గల అల్లనేరేడు చెట్టును నరికి వేసినట్లు బాధిత రైతు ఎం.సుమతి తెలిపారు. ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చ ేసిన అనంతరం వివరాలు చ ెప్పారు. తమ పట్టా భూమిలోని చెట్టును అనంతరెడ్డి అనే వ్యక్తి నరికి వేసి న ట్లు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తుంగతుర్తి




# రాజాపేటలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న అయోధ్య అక్షింతల పూజా కార్యక్రమాలు

**రాజాపేట ప్రభాతవార్త:**



అయోధ్య తీర్థ క్షేత్ర అతి పవిత్ర స్పర్శ అక్షింతల పూజా కార్యక్రమాలు, భజనలు ఆదివారం కూడా కొనసాగాయి. రాజాపేట మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో మండలంలోని అన్ని గ్రామాలలో అక్షింతల కలశపూజ శ్రీరామ నామ జేప భజన కార్యక్రమము, హనుమాన్ చాలీసా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, ఆర్ఎస్ఎస్, బీజేపీ, బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలు ఐక్యంగా ఉండి రాజ్యాధికారం దిశగా ఉద్యమించాలి

**మోత్కూర్ ప్రభాతవార్త:**



బీసీలు ఐక్యంగా ఉండి రాజ్యాధికారం దిశగా ఉద్యమించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి(బీఆర్ఎస్ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మోత్కూర్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి మోత్కూర్ తాలూకా స్థాయిలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బీసీ నాయకులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా మారుతున్న బీసీల తలరాతలు మారటం లేదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయ లబ్ధి కొరకు బీసీలను జెండాలను మోయించుకుంటూ, జిందాబాద్ కొట్టించుకుంటున్నారే తప్పా, రాజకీయంగా ఎదగనీవ్వకుండా అన్ని రాజకీయ కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. రానున్న సర్పంచ్, పార్లమెంట్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీలు పోటీ పడి ఐక్యతతో విజయం సాధించినప్పుడే రాజ్యాధికారం దిశగా అడుగులు పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర, జిల్లా, నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, గుండగొని రామచంద్రు, ఎడ్ల శ్రీనివాస్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు పురుగుల నర్సింహ్మా, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ్మా, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, బిఆర్ఎస్ఎస్ పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు బుర్ర సంతోష్, బొడ్డుపల్లి మైసయ్య, వంగరి రాములు నేత, చిలుకమర్రి బాబు చారి, చిర్ర బోయిన కొమురయ్య, అన్నెపు నర్సింహ్మా, మెంట నగేష్, లోడే రాజు తదితరులు పాల్గొన్నారు.